10న వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: స్థానిక సిఎస్ఐ చర్చి మైదానంలో ఈ నెల 10వ తేదీన వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు స్నేహితఅమృత హస్తం సేవాసమితి అధ్యక్షుడు రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల ఆధ్వర్యం లో ఈ పోటీలను ఏర్పాటు చేయుచున్నామన్నారు. ఈ పోటీలకు 15 నుంచి 29 సం!! వయసు గలవారు అర్హులన్నారు. నియోజకవర్గ పరిధిలోని యువకులు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. విజేతలకు ప్రథమ రూ.3వేలు, ద్వితీయ రూ.2వేలు చొప్పున బహుమ తులు అంద జేస్తామన్నారు. అలాగే ప్రోత్సాహక బహుమతులు కూడా ఉంటా యని స్పష్టంచేశారు. ఆసక్తి గలవారు వారు జనవరి 9 వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని, 10 వ తేదీ ఉదయం 8 గంటల నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించబడును. ఆసక్తి గలవారు మరిన్ని వివరాలకు 9966509364 కి సంప్రదించాలని ఆయన రాజు విజ్ఞప్తిచేశారు.

పేదరిక అంతమే సీఎం లక్ష్యం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో పేదలు ఉండకూడదని అందుకోసం వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని కమలాపురం శాసనసభ్యులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెన్షన్ వారోత్సవాల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ కూడా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ అందివ్వడం లేదని ఒక నిరుపేద కుటుంబానికి పెన్షన్ ఎంతో ఆసరాగా ఉంటుందన్నారు. పేదలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెన్షన్లను పెంచడం జరిగిందన్నారు. పింఛన్లు ఎక్కువగా ఇచ్చే ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్ఎస్ రెడ్డి (చిన్న), దిలీప్‌రెడ్డి, డీసీఎంఎస్ ప్రతాప్‌రెడ్డి, పి.రఘురామిరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షు డు నారాయణరెడ్డి, సర్పంచ్‌లు సుదర్శన్‌రెడ్డి, చంద్రయాదవ్, కల్యాణ్, ఎంపీటీసీ నాగిరెడ్డి, కోఆప్షన్ మెంబర్ వారీష్, నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ అన్వర్ హుసేన్, మండల స్పెషల్ ఆఫీసర్ డా.వెంకట సుబ్బయ్య, తాహసీల్దార్ ఆలీఖాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో సురేష్‌బాబు, మండల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగర శివారులో ఉన్న ఆశ నిలయంలో నివసిస్తున్న మూగ, చెవిటి విద్యార్థులకు అబ్దుల్ కలామ్ సేవా సమితి అధ్యక్షుడు ఆడిటర్ పఠాన్. తౌహిద్ ఖాన్ గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తౌహిద్‌ఖాన్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లో భాగంగా దుప్పట్లు పంపిణీ చేశారు.ఇక్కడ నివసిస్తున్న విద్యార్థులకు దుప్పట్లు ఇవ్వడం సంతోషంగా ఉందని, రాబోయే రోజుల్లో ఆశ నిలయానికి తన వంతు సహాయసహకారాలు అంద జేస్తానని తెలిపారు. అలాగే ఆర్.కె. హెల్పింగ్ హ్యాండ్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిత్యావసర సరుకులు విష్ణు వర్ధన్ తరపున ఆశ్రమానికి అందించారు. తమ విద్యార్థులకు దుప్పట్లు అందజేసినం దుకు ఆశనిలయం నిర్వాహకురాలు సిస్టర్ జ్యోతిష్య, తౌహిద్‌ఖాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిటర్ తౌహిద్ ఖాన్, కొప్పర్తి సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి, మీకోసం సేవా సంస్థ అధ్యక్షుడు విష్ణువర్ధన్, సిస్టర్ జ్యోతిష్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌కు రంగనాథుడి పేరునే కొనసాగించాలి

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని కూరగాయల మార్కెట్‌కు రంగనాథస్వామి పేరునే కొనసాగించాలని కోరుతూ గురువారం మున్సిపల్ కమిషనరు నరసింహారెడ్డికి బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణంరెడ్డి మాట్లాడుతూ దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆయన స్వహస్తాలతో కూరగాయల మార్కెట్‌కు రంగనాథ స్వామి పేరును నామకరణం చేశారన్నారు. ఆయన తనయుడు ప్రస్తుత ముఖ్య మంత్రి జగన్ కూరగాయల మార్కెట్‌కు వైఎస్సార్ పేరుతో ప్రారంభిం చడాన్ని హిందువుల మనోభావాలు దెబ్బతినే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని బీజేపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. దేశం కోసం అశువులు బాసిన వారి పేర్లతో నామకరణం చేసినా ప్రజలు పట్టించుకో రన్నారు. కానీ అందరికీ సంబంధించిన మార్కెట్‌కు వైఎస్సార్ పేరును నామకరణం చేయడం పట్ల ప్రజలు ఆగ్రహిస్తున్నారన్నారు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి రంగనాథస్వామి పేరుతోనే మార్కెట్ ను కొనసాగించాలని వారు కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు గోవర్దన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, భానుప్రకాష్, శ్రీరాములు, శ్రీనివాసరెడ్డి, కావేటి పాండు, నాగరాజు యాదవ్ తదితరులు ఉన్నారు.

చంద్రబాబు పబ్లిసిటీ షో కోసం జనం ప్రాణాలు బలి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రతిపక్షనేత చంద్రబాబు నాయుడు పబ్లిసిటీ షో కోసం జనం ప్రాణాలు బలి అయిపోతున్నాయని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ ఆవేధన వ్యక్తం చేశారు. గురువారం మారుతీనగర్‌లోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కందుకూరులో ఇరుకు రోడ్డులో బహిరంగ సభ నిర్వహించి 8 మంది ప్రాణాలు బలికొన్న చంద్రబాబు, గుంటూరులో పదివేల మందికి చీరెలు ఇస్తామని టోకెన్లు ఇచ్చి 30వేల మందిని రప్పించి మరో ముగ్గరిని పొట్టబెట్టుకున్నా రన్నారు. ఇలాంటి ఉదంతాలు జరిగి సామాన్యులైన పేదవారి జీవితాలు ఛిద్రం కాకూడదనే సీఎం వైఎస్ జగన్ బాధ్యతాయుతంగా రోడ్లపై సభలు పెట్టకూడదని జీవో ఇస్తే నానా రాద్ధాంతం చేయడం సరికాదన్నారు. ఈ జీవో ఒక్క టీడీపీ, జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఎం పార్టీలకేగాక వైఎస్సార్సీపీకి కూడా వర్తిస్తుందన్నారు. కానీ ప్రతిపక్షాలు దీనిపై కావాలనే దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. జీవో ఇచ్చిన తర్వాత చిత్తూరు జిల్లా కుప్పంలో నిన్న పర్యటించిన చంద్రబాబు కావాలనే మళ్లీ పబ్లిసిటీ స్టంట్‌కు తెరతీశారన్నారు. అనుమతుల్లేకుండా సభ, రోడ్ షో నిర్వహించాలని విఫలయత్నం చేశారన్నారు. ఇలాంటి చీప్ ట్రిక్స్ ప్రజలు నమ్మబోర న్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్సీపీ 175కు 175 సీట్లు సాధిం చడం ఖాయమని, టీడీపీ తుడిచిపెట్టుకుపోవడం తథ్యమని జోస్యం చెప్పారు.

పింఛను పంపిణీలో వాలంటీరు చేతివాటం

వికలాంగుడి నుంచి ప్రతినెలా రూ.500ల వసూలు- లబోదిబోమంటున్న లబ్ధిదారుడు

విశాలాంధ్ర-పులివెందుల: పింఛను పంపిణీలో ఓ గ్రామ వాలంటీరు చేతివాటం ఆలస్యంగా వెలుగు చూసింది. వికలాంగుడు అనే కనికరం, దయ లేకుండా ప్రతినెలా వికలాంగుడి సొమ్ము నుంచి రూ.500ల చొప్పున వెనుకేసుంటుండటంతో లబ్ధిదారుడు లబోదిబోమంటున్నాడు. చివరకు తనకు జరుగుతున్న అన్యాయాన్ని గ్రహించాడు. ఈ విషయమై కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. ఇందుకు స్పందించిన శ్రీనివాసరెడ్డి వెంటనే ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని పింఛన్‌దారుడికి జరిగిన అన్యాయాన్ని పూస గుచ్చినట్లు వివరించారు. తాను తప్పక న్యాయం చేస్తానని ఎంపీడీఓ లబ్ధిదారుడికి హామీనిచ్చారు. వివరాలిలావున్నాయి. పులివెందుల మండలం ఇ- కొత్తపల్లి గ్రామానికి చెందిన బోయకుంట్ల బాబయ్యకు కుష్టి వ్యాధి సోకడంతో చేతి వేళ్లు కట్ అయ్యాయి. దీంతో ప్రభుత్వం బాబయ్యను వైకల్యం కింద గుర్తించి 2020 జూన్ నుంచి 3000 రూపాయలు పెన్షన్ అందజేస్తోంది.. అయితే బతుకుదెరువు కోసం బాబయ్య బిడ్డ బాబక్కతో కలిసి పులివెందల పట్టణంలో నివాసం ఉంటున్నారు. మంజూరైనప్పటి నుంచి ఈ నెల జనవరి ఒకటో తేదీ వరకు పెన్షన్ రూ.2500లు మాత్రమే వాలంటీరు అందిస్తున్నారంటూ బాబయ్య వాపోతున్నాడు. ఇదేమంటే బైక్ పెట్రోల్ ఖర్చు వస్తుంది అందువల్ల నాకు రూ.500లు ఇవ్వాల్సి ఉంటుందని, అందుకే పింఛనులో కట్ చేస్తున్నానంటూ వాలంటీర్ ఖరాకండిగా చెప్పి నట్లు బాబయ్య ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయమై కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వేలూరు శ్రీనివాస్ రెడ్డిని గురువారం కలుసుకొని తమకు జరిగిన అన్యాయాన్ని వెల్లబోసుకున్నాడు. ఇందుకు స్పందించిన శ్రీనివాస్ రెడ్డి వెంటనే బాబయ్యను తీసుకుని ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లారు. బాబయ్యకు జరిగిన అన్యాయాన్ని ఎంపీడీవోకు వివరించారు. న్యాయం చేస్తానని ఎంపీడీవో హామీ ఇచ్చారు. వేలూరు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాబాయ్యను చూస్తే చాలా జాలేస్తుందన్నారు . అతని వాలకం చూసిన తర్వాత ఏదైనా పది రూపాయలు సాయం చేయాలనిపిస్తుందన్నారు . కానీ అతనికి సాయం చేయాల్సిందిపోయి అతని పింఛను సొమ్ము నుంచి రూ.500లు లాక్కోవడం మరి అన్యాయం అన్నారు. ఈ విషయం ఎంపీడీవో కూడా న్యాయం చేస్తానన్నారు. బాధితునికి న్యాయం చేయని పక్షంలో అ తర్వాత ఏం చేయాలనేది త్వరలో తెలియజేస్తానని శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

పండగపూట పస్తులేనా

విశాలాంధ్ర-కడప రూరల్ : గ్రామ పంచాయతీల్లో జగనన్న క్లాత్ మిత్ర కార్మికులకు 10 నెలల తరబడి అందని జీతాలు సం క్రాంతి పండుగ కైనా వేతనాలు అందించి పస్తులు ఉండకుండా చూడాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.నాగసుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరి కృష్ణ, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు కేసి.బాదుల్లాలు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం ఎదుట స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలకు 2వ రోజు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం గ్రామపంచాయతీలను పరిశుభ్రంగా ఉంచే కార్మికుల పట్ల జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. అమలుకు నోచుకోని కనీస వేతనాల 680 జీవో. పారిశుద్ధ్య కార్మికులపై జిల్లా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని మాస్కులు, గ్లౌజులు, యూనిఫామ్, పోరకలు, చెప్పులు ,రిక్షా రిపేర్లు సైతం చేయించడం లేదన్నారు. నెలనెల వేతనాలు అందక ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్నారు. పోరాడి సాధించుకున్న జీవోలు సైతం అమలకు నోచుకోని దుస్థితి నెలకొంది. దీక్షలో కూర్చున్నవారు స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, ఎఐటియుసి నగర అధ్యక్షులు పి సుబ్బరాయుడు, ఆనందరావు, రమణయ్య తదితరులు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర కార్యదర్శి ఉద్దే మదిలేటిలు పాల్గొన్నారు.

చీకటి జీవోను ఉపసంహకరించుకోవాలి

విశాలాంధ్ర-వేంపల్లె: సభలు, సమావేశాలు, రోడ్‌షోలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యకుడు గూడూరు రామచంద్ర, పత్రికా ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం తన వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి చీకటి చట్టాల ను ప్రవేశపెట్టి ప్రజా ఉద్యమాలను అణిచివేయడం పద్ధతి సరైనది పద్ధతి కాదని ఈ జీవోను నాయీబ్రాహ్మణ సంఘము వ్యతిరేకిస్తుందన్నారు. ఎక్కడో ప్రజా ఉద్యమాల్లో చిన్న చిన్న పౌర పాట్లును ప్రభుత్వ దృష్టిలోపెట్టుకుని నల్ల చట్టాలతో ప్రజా ఉద్యమాలకు సంకెళ్ళ లో అణిచివేయాలని, ఇది పౌర హక్కులకు భంగం కలుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే ర్యాలీలు, రోడ్ షోల సభలు. నియంత్రించే చీకటి జి.ఓ. ను వెంటనే ఉపసంహంచు కోవాలని ఆయన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఏపీటీఎఫ్ డైరి, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేష్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) 2023కు సంబంధించిన నూతన డైరి, క్యాలెండర్, జీఓల సంపుటిని ప్రొద్దుటూరు మండల విద్యాశాఖ అధికారి బి.సావిత్రమ్మ ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్ రెడ్డిలు గురువారం హౌసింగ్‌బోర్డులోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో విడుదల చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ ఏపీటీఎఫ్ రూపొందించిన డైరి, జీఓల సంపుటి ఉద్యోగ, ఉపాధ్యా యులకు ప్రయోజనకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్‌రెడ్డి, ఏపీటీఎఫ్ రాష్ట్ర అడిట్ కమిటి సభ్యుడు కృష్ణారెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, కుల్లాయిరెడ్డి పాల్గొన్నారు.

క్రికెట్ టీమ్‌లు అన్ని విజయానికి కృషి చేయాలి

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ :కడప ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే జలీల్ ఛాంపియన్ ట్రోఫీ లో పాల్గొనే క్రికెట్ టీములు అన్ని విజయానికి కృషి చేయాలని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాజీ ఎమ్మెల్సీ పుత్త నర్సింహారెడ్డిలు అన్నారు గురువారం గురువారం నగరంలోని సాయి దర్బార్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టిడిపి మైనార్టీ నాయకులు జమీల్ క్రికెట్ ఛాంపియన్ ట్రోఫీ టీంల సమావేశంలో వారు మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే క్రీడాకారుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు కడప నగరంలో క్రికెట్ గ్రౌండ్ తదితర ఆటల వసతులకు ఏర్పాటు చేస్తామన్నారు అన్ని క్రికెట్ టీమ్ లు బాగా ఆడి ఓటమికి భయపడకుండా తెలిపారు నేషనల్ ఇంటర్నేషనల్ స్థాయిలకు ఎదగాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మన్సు ర్ ఆలీ తారీక్ అలీ తదితరులు పాల్గొన్నారు

పాములూరులో పచ్చదనం - పరిశుభ్రత

విశాలాంధ్ర-వేంపల్లె: స్థానిక వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగి వేమన విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఆదేశానుసారంగా దత్తత తీసుకున్న పాములూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పచ్చదం-పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రపరచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు శివరామ్ మాట్లాడుతూ పాఠశాల ఆవరణంలో పరిశుభ్రం చేసి మొక్కలు నాటుటకు వేంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రావడం చాలా సంతోషమన్నారు. పచ్చదనం-పరిశుభ్రత వంటి ప్రజాహిత కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ పచ్చదనం వలన ఆరోగ్యానికి ఎంతో ఉపయోగమని మొక్కలను పెంచడం ద్వారా భావితరాల వారికి వాతావరణానికి ఎంతో మేలు చేసిన వారమవుతామన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పింఛన్లు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షన్లను అంద చేయడం జరుగుతుందని ఎన్నికల ముందు ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలల్లో బాగంగా నవరత్నాల్లో భాగంగానే అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కులమతాలకు, పార్టీలకు అతీతంగా పెన్షన్లను అందచేయాలని ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పెన్షన్లను అందివ్వడం జరుగుతుందని నాగిశెట్టిపల్లె సర్పంచ్ అనంతరెడ్డి పేర్కొన్నారు. అందులో బాగంగానే పెన్షన్లను మంజూరు చేయడం, సచివాలయం సిబ్బంది బూత్ కన్వీనర్‌లతో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. గొడ్లవీడు సర్పంచ్ బసిరెడ్డి చెన్న కృష్ణారెడ్డి, సోమిరెడ్డిపల్లె సర్పంచ్ రామయ్య ఆ సచివాలయం పరిధిలోని పెన్షణ్లను పంపిణీ చేసి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పెన్షణ్లు అందివ్వడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో కేవలం జన్మభూమి కమిటీలు సిఫారసు చేసిన వారికి మాత్రమే పెన్షన్లు అందించేవారని అన్నారు. ప్రతి 6నెలలకు ఒక సారి కొత్త పెన్షన్లను మంజూరు చేస్తామని అన్నారు. లబ్ధిదారులు వాలంటీర్ల ద్వారా నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. 1వ తేదిన ఉదయం 6గంటల లోపు వాలంటీర్ల ద్వారా ఇంటికి అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వందే అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

జగన్, పోవాలి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రావాలి....

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: నగరంలోని చిన్న బేస్తవీధి, అమ్మ వార్శాషాల వీధి, 32వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ వార్డ్ ఇన్చార్జ్,క్లస్టర్ అల్లాభకాష్ (అజ్మత్) ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేస కడప నియోజకవర్గ ఇన్చార్జి వి.ఎస్ అమీర్ బాబు తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపురెడ్డి శివ కొండారెడ్డి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వికాష్ హరీ, మాట్లాడుతూ ఇంటింటికి తిరుగుతూ వైసిపి అరాచక పాలన గురించి ప్రజలకు వివరిస్తూ అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాలని, అందుకోసం ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మిరి బాలదాసు, నాయకులు జిలాని భాష, హమీద్ బుఖారి, తెలుగుదేశం పార్టీ నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్ , రాష్ట్ర నాయకులు సానపురెడ్డి రవిశంకర్ రెడ్డి కొమ్మలపాటి సుబ్బరాయుడు, ద్వారకనాథ్, కోండా సుబ్బయ్య,నాదెళ్ల దస్తగిరి 6వార్డు ఇన్చార్జులు వరదా కిరణ్, బిట్టా శ్రధర్, సుధాకర్ యాదవ్ రాయల్ కరీముల్లా, సాదిక్ తదితరులు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యంపై నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరంలోని 48వ డివిజన్ పరిధిలో గల పరమేశ్వర స్కూల్ వద్ద నుండి హెూమియోపతి కాలేజ్ వరకు వెళ్లే రోడ్డు పాలకుల నిర్లక్ష్యం మూలంగా ఏళ్ల తరబడి అధ్వాన్నంగా ఉందని,తక్షణం కొత్త రోడ్డు నిర్మించాలని సిపిఐ నగర కార్యదర్శి ఎన్.వెంకట శివ డిమాండ్ చేశారు. గురువారం సిపిఐ నేతృత్వంలో స్థానికులు, హెూమియోపతి విద్యార్థులు బ్యానర్ పై సంతకాలు చేసి నిరసన వ్యక్తం చేశారు. రోడ్డు సమస్యను తక్షణం పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకట శివ మాట్లాడుతూ సుదీర్ఘకాలం రహదారి మరమత్తులకు నోచుకోకపోవడం వల్ల అనేకమంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారన్నారు. 2004లో రామరాజు పల్లె పంచాయతీని కడప నగర పాలక సంస్థలోకి విలీనం చేసుకున్నప్పటికీ ఇప్పటికీ ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోకపోవ డం దారుణమన్నారు.దెబ్బతిన్న రహదారులు ప్రజలకు నరకం చూపిస్తున్నాయని, ప్రమాదాలు తరచుగా జరుగుతు న్నాయన్నారు. ఇలాంటి రహదారుల ప్రయాణం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారక ముందే నగర పాలక అధికారులు మేలుకోవాలన్నారు. అనేక కాలనీలలో నివాసమున్న పేద ప్రజలు, కాలేజి విద్యార్థులు నిత్యం తిరిగే ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా తక్షణం కొత్త సిమెంటు రోడ్డు లేదా తారు రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు. డ్రైనేజీ నీరు సైతం రోడ్డు మీద పారుతోందన్నారు. ఈ ప్రధాన రోడ్డును 40 అడుగుల వరకు విస్తరించి అభివృద్ధి చేయాలనీ, వర్షపు వరద నీరు రోడ్డు మీదికి రాకుండా మురికి కాలువలు నిర్మించాలని కోరారు. ఒక స్థాయి ప్రధాన రోడ్డే ఇంత అధ్వానంగా ఉంటే పేదలు నివసిస్తున్న వీధుల్లో కనీసం మెటల్ రోడ్డుకు కూడా నోచుకోని ప్రాంతాలు అనేకం ఉన్నాయన్నారు. నగరాభివృద్ధి పనులకు ప్రభుత్వాన్ని నిధుల కొరతతో పాటు పర్సంటేజిల గ్రహణం కూడా పట్టుకుందని విమర్శించారు. నగరంలోని ప్రతి సమస్యకు నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కారం చూపాల్సిన నగర పాలకవర్గం, అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నగర ప్రజల డిమాండ్ మేరకు నగరపాలక సంస్థ కమిషనర్ గా ఐఏఎస్ అధికారి వచ్చినప్పటికీ తగినన్ని నిధుల కేటాయింపులు లేకపోవడం, ప్రజా ప్రతినిధుల సహకారం కొరవడటం వల్ల నగరాభివృద్ధి మందగమనంగానే ఉందన్నారు. అన్ని రకాల పన్నులు పెంచినా, చెత్త పన్ను లాంటి కొత్త పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తున్నా అందుకు తగ్గ మౌలిక నదుపాయాల కల్పన లేకపోవడం దారుణమన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కృష్ణమూర్తి, సిపిఐ తాలుకా జోన్ సహాయ కార్యదర్శి కె. మునెయ్య, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు పి.మల్లికార్జున, వి.భాగ్యలక్ష్మి, 48వ డివిజన్ సిపిఐ నాయకులు నాగరాజు, లక్ష్మీనారాయణ, బాబావల్లి, రామాంజనేయులు, టి.భాష, శివాచారి, ఓబులేసు, స్థానికులు హెూమియోపతి కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

భక్తులకు నాణ్యమైన రుచికరమైన ఆహారం అందించాలి

టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : దక్షిణ భారత దేశం లోనే అత్యంత అద్భుత కట్టడమైన ఒంటిమిట్ట కోదండ రామాలయం రామభక్తుల కు నిలయమని రామాల యానికి వచ్చే భక్తులందరికీ నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం అన్నారు. గురువారం ఆయన కోదండరామాల యానికి విచ్చేశారు. ఆయనకు టీటీడీ అధికారులు, వేదపండి తులు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు చేసి టీటీడీ జేఈవోకు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం వీరబ్రహ్మం ఒంటిమిట్ట రామాలయం ఎదురుగా ఉన్న రామకుటీరంలో టీటీడీ వారు నిర్వహిస్తున్న అన్నప్రసాద కేంద్రాన్ని ఆయన పరిశీలించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం సాంబారు అన్నం, పెరుగన్నం కాకుండా భక్తులకు మెరుగైన ఆహారమైన పౌష్టికాహారం నాణ్యమైన ఆహారమైన తెల్ల అన్నం, పప్పు, రసం, మజ్జిగ, పచ్చడి వంటి రుచికరమైన ఆహారం అందించాలని టీటీడీ సిబ్బందికి ఆయన సూచించారు. కేవలం సాంబారు, పెరుగన్నం పెట్టడంతో చాలా మంది భక్తులు తినకుండా వెనక్కు వెళుతున్నారని ఇలాంటి ఆహారం కాకుండా ఈ ప్రాంతంలో ఏమి తింటారో ఆవిధంగానే ఇక్కడి పద్ధతి ప్రకారం వంటకాలు పప్పు, రసం, మజ్జిగ వంటివి వడ్డించాలని సూచించారు. టీటీడీ సెక్యూరిటీ సిబ్బంది ఎంత మంది ఉన్నారు వారి విధి నిర్వహణ ఏమి, వారు ఎక్కడెక్కడ పనిచేస్తారు కేవలం ఈ రామాలయ పరిసర ప్రాంతాలు కల్యాణవేదిక పరిసర ప్రాంతాలు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, టీటీడీ ఇన్‌స్పెక్టర్ ధనుంజయులు, ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది సీఈఓ, ఈఈ, డీఈ, ఏఈ, కాంట్రాక్టర్ చిట్టేపల్లె సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సచివాలయంలో ట్రైని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-వల్లూరు : సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించడంతో పాటు, అర్హులైన ప్రతి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని ట్రైనింగ్ కలెక్టర్ రాహుల్ మీనా ఆదేశించారు. వల్లూరు గ్రామ సచివాలయాన్ని, ట్రైనీ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో వుండి, ప్రజలు సంతృప్తి చెందేలా మెరుగైన సేవలు అందిం చాలన్నారు. సచివాల య పరిధిలో ప్రతి రోజు ఎన్ని అర్జీలు వస్తున్నాయి, వచ్చిన అర్జీల్లో ఎన్ని పరిష్కరించారు. ఎన్ని బియాండ్ ఎస్.ఎల్.ఎ లో వున్నాయి అని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ సచివాలయం రికార్డులను, అటెండెన్స్ రిజిస్టర్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. జెడ్పి డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, తహశీల్దార్ నారాయణ రెడ్డి, ఎం.పి.డి.ఓ జుబేదా, ఓపిఆర్‌డి ప్రసాద్,పంచాయతీ కార్యదర్శి బలరామ్మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సగర కులస్థులు అన్ని రంగాల్లో ముందుండాలి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సగర కులస్థులు అందరు అన్ని రంగాల్లో ముందుండాలని సరగ సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళీ పిలుపు నిచ్చారు. కడప జిల్లా సగర సంఘం కార్యాలయంలో జిల్లా క్యాలెండర్‌ను మాదా సు మురళీ ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో సగర కులస్థులకు అన్ని విజయాలు సిద్ధించాలని దేవున్ని ప్రార్థిస్తు న్నట్లు తెలిపారు. రాజకీయంగా, ఆర్థికంగా ముందుండాలని, విద్యార్థులు బాగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. ఈ ప్రభుత్వం సగరులకు ఇచ్చిన హామీలు అన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు పెద్ద చంద్రాయుడు, రామకృష్ణ, వెంకటసుబ్బయ్య, ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ, వేమన, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవో నెంబరు 1ను రద్దు చేయాలి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : చీకటి జీవో అయిన జీవో నెంబర్ 1ను వెంటనే రద్దు చేయాలని ఒంటిమిట్ట టీడీపీ మండలాధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి అన్నారు. గురువారం ఒంటిమిట్ట మండలంలోని రాచపల్లె గ్రామంలో టీడీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమానికి పార్టీ అడ్వైజర్ రాబిన్‌శర్మ టీమ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటూ కార్యక్రమం నిర్వహించారని ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై టీడీపీ పోరాటాల్లో భాగం కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధికార ప్రతినిధి ఓబినేని సుబ్బమ్మ, ఒంటిమిట్ట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బిలిరాయుడు, రాచగుంటపల్లె రమణ, మామూరు సుబ్రమణ్యం, మంటపంపల్లె కిరణ్, ఆటో బాబయ్య, ఆంజనేయులు రెడ్డి, కోనరాచపల్లె బాష, ఓబయ్య, సుబ్బారెడ్డి, చంద్రబాబు, రమేష్, చిన్న, కృష్ణ, కొత్తపల్లె ప్రభాకర్, మస్తాన్, రాందాసు, రాంప్రసాద్, గోపాల్‌కృష్ణ, మౌలాలి, ఆలూరి వెంకటసుబ్బయ్య, నామాల వెంకటయ్య, కృష్ణమూర్తి, ఈశ్వరయ్య, చౌదయ్య, సురేష్, రాజు, చిన్నకొత్తపల్లె అయ్యవారయ్య, బూర్స్ శీను, రాజు, లక్ష్మణ్, రాజా పాల్గొన్నారు.

మైదుకూరు ఎమ్మెల్యేను ఆప్కాబ్ చైర్మెన్ దంపతులు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డిని గురువారం ప్రొద్దుటూరులోని ఆయన స్వగృహంలో ఆప్కాబ్ చైర్మెన్ మల్లెల ఝాన్సీరాణి, మల్లెల రాజారాం రెడ్డిలు కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఆప్కాబ్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యేకు అందచేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వారికి ఆహ్వానించి వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు కొద్ది సేపు వారు చర్చించుకున్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

8న ఆత్మీయ సమ్మేళన సభ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అఖిల భారత యాదవ మహా సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొద్దుటూరు కృష్ణాలయం చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఈనెల 8వ తేది ఆదివారం ఉదయం 9గంటలకు ఎంజీ ఆటోనగర్‌లోని ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో యాదవుల ఆత్మీయ సమ్మేళన సభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేష్ రాష్ట్రంలో 75లక్షల మంది జనాభా ఉన్న యాదవులు నవ్యాంధ్రప్రదేష్‌లో ఎంతో దయనీయ స్థితినిక ఎదుర్కొంటున్నారన్నారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి వర్తక వాణిజ్య రంగాలలో వెనుకబడి ఉన్నారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు పైబడిన యాదవులకు రాజ్యాంగబద్ధంగా సరైన న్యాయం జరగడం లేదన్నారు. యాదవుల హక్కులు సాధించుకునేందుకు ఐక్యత పోరాటశక్తిగా యాదవ జాతిని మేల్కొలిపేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ నెల 8వ తేది జరిగే యాదవ ఆత్మీయ సమ్మేళన సభలో రాష్ట్ర, జాతీయ యాదవ నాయకులు, జిల్లాలోని యాదవ పెద్దలు, ప్రముఖులు, ఉద్యోగులు, విద్యార్థి యువజనులు, మహిళలు, కళాకారులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని చల్లా రాజగోపాల్ ఒక ప్రకటనలో కోరారు.

జీవో 1 రద్దు కై నేడు రౌండ్‌టేబుల్‌ను జయప్రదం చేయండి: సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జీవో నెంబర్ 1ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రెస్ క్లబ్ లో 6-1- 2023 శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు రౌండ్ టేబుల్ నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను కాలరాసే విధంగా, ప్రశ్నించే గొంతు కలను అణచివేసేందుకు, ఏపీలో ర్యాలీలు, రోడ్డు షోలు, సభలు, సమావేశాలు జరపకూడదంటూ రాష్ట్ర ప్రభుత్వం అర్ధరాత్రి చీకటి జీవో 1 ను విడుదల చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. జగన్ మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలపై నిర్బంధ కాండను ప్రయోగిస్తూ, నియంతలా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిటిష్ పాలకులు జాతీయోద్యమాన్ని అడ్డుకోవడం కోసం తీసుకువచ్చిన చట్టాన్ని స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జీవో 1 ని తీసుకురావడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కవులు, రచయితలు, మేధావులు ప్రశ్నిస్తే తప్పేం టని, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరు దుర్మార్గపు చర్యలకు పాల్పడ టం సిగ్గుచేటని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యా న్ని, కాపాడుకునేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

డిజిటల్ విద్యా విధానానికి అధిక ప్రాముఖ్యత

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : మారుతున్న పరిస్థితులకు, ఉద్యోగ అవకాశాలకు, అనుగుణం గా విద్యా విధానాన్ని అమలు పరచాలని సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి చెప్పలి దేవరాజులు సూచించారు. గురువారం కడప నగరంలోని విద్యా మందిర్ పాఠశాల నందు జిల్లాలో సీబీఎస్ఈకు ఎంపిక చేయబడిన 31 పాఠశాలలకు రెండు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మొదటి విడతలో జిల్లాకు 31 పాఠశాలను సీబీఎస్ఈకి ఎంపిక చేయబడ్డాయని పేర్కొన్నారు. ఎంపిక చేయబడిన పాఠశాలలకు విద్య అకాడమిక్ క్యాలెండర్, శిక్షణ తరగతులు, పరీక్షలు, వసతులు, అవసరాలు కావలసిన వాటిపై ప్రత్యేక ప్రణాళిక తయారు చేయాలని సూచించారు. అనంతరం ఎస్‌సీఈఆర్‌టీ ద్వారా రాబడిన రిసోర్స్ పర్సన్ సాయికుమారి రాజినీ చౌదరి, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు అపర్ణ రెడ్డి జ్యోతిలు, సీబీఎస్ఈ యొక్క ప్రాముఖ్యత అవసరాలు చేయవలసిన పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో కడప డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, జిల్లా సమగ్ర శిక్ష అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామాంజనేయులు రెడ్డి, గర్ల్స్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ ధనలక్ష్మి, కోర్స్ కోఆర్డినేటర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల కేంద్రంలో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర -మైలవరం : మండల కేంద్రమమైన మైలవరం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శుక్రవారం ఉదయం జమ్మలమడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి మరియు మండల అధ్యక్షురాలు చేరెడ్డి సావిత్రి, చేరెడ్డి చెన్నకేశవ రెడ్డిలు పాల్గొంటారని వైకాపా మండల కన్వీనర్ దన్నవాడ మహేశ్వర్‌రెడ్డి గురువారం సాయంత్రం విలేఖరులకు తెలిపారు. ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే ఎమ్మెల్యే, ఎంపిపి దృష్టికి తెస్తే పరిష్కారం అవుతాయని అన్నారు. మండలంలోని వైకాపా నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలనీ కోరారు.

అర్హులందరికీ పెన్షన్లు

విశాలాంధ్ర-అట్లూరు : అర్హత గల ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తామని సహకార సంఘం అధ్యక్షుడు ముడమాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ముత్తుకూరు సచివాలయ కార్యాలయం ఆవరణలో సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో నూతనంగా మంజూరైన పింఛన్లను రూ.2750లు చొప్పున లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్రంలో పారదర్శ కంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పింఛన్ దారులకు ప్రతి ఆరునెలలకోసారి నూతన పింఛన్లు మంజూరు అవుతాయని అర్హులు సచివాలయ వాలంటీర్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే అర్హులైన వారికి పింఛన్లు వచ్చేలా చూస్తామన్నారు.

తెరిసా జార్జికి ఘన నివాళి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా ఇన్చార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ తల్లి తెరిసా జార్జిమ్మకి గురువారం మార్కాపురంలోని తన స్వగ్రామంలో కడప నగర డిప్యూటీ మేయర్ బండి నిత్యానంద రెడ్డి సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెరిసా జార్జిమ్మ విద్యా సంస్థలు నెలకొల్పి ఎంతోమందికి భవిష్యత్తు బంగారుబాట వేశారన్నారు. విద్యాసంస్థలు ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి తరగతుల కుటుంబాలకు విద్యను అందించారన్నారు. అలాగే ఆమె ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

జెవివి కేలండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఎమ్మార్సీ భవనంలో గురువారం జెవివి ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర కేలండరును ఎంఈఓ వీరారెడ్డి, నవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్ రాహుల్‌లుఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక అనేది ప్రజల చైతన్యం, విద్యార్థుల మేధస్సును పెంచడం కోసం నిరం తరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు ఏవైనా పోటీ పరీక్షలలో మానసిక ఒత్తిళ్లకు గురవుతున్న వారికి అవగాహన సదస్సులు విద్యార్థుల మేధస్సును వెలుగు తీయడం కోసం చెక్కుముఖి లాంటి పరీక్షలను నిర్వహిస్తారన్నారు. కార్యక్రమం లో కడప జిల్లా గౌరవాధ్యక్షులు గంగాధర్ రెడ్డి, జిల్లా కోశాధికారి సమీర్ భాష,జిల్లా ఉపాధ్యక్షులు వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

జీఓ నెం.1ని రద్దు చేయాలి
రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రాథమిక ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.1ని రద్దు చేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ప్రొద్దుటూరు సీపీఐ కార్యాలయంలో రౌండ్‌టేబుల్ సమావేశం సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.రామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సురేష్‌నాయుడులు మాట్లాడుతూ 1858వ సంవత్సరంలో భారతదేశాన్ని ఈస్ట్ ఇండియా వారు పాలించారని గుర్తు చేశారు. 1861లో బ్రిటీష్ పాలకులు పాలిస్తున్న తరుణంలో ఆర్టికల్ 30ని తీసుకువచ్చినప్పటికి ఈ ఆర్ట్ ఆంధ్రప్రదేష్‌కు వర్తించదని బ్రిటిష్ పాలకులు సైతం తెలిపారన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేష్‌లో ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. కవి జింకా సుబ్రమణ్యం, బొర్రా రామాంజినేయులు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని తెలిపారు. అధికారంలో ఉన్నాం ఏమైనా చేస్తాం అంటే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. అధ్యక్షత వహించిన రామయ్య మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నియంత పోకడలను, నియంత పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కులను కాలరాస్తూ పాలన సాగిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరన్నారు. వెంటనే జీఓ నెం.1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, వెంకటస్వామి, ఘంటశాల వెంకటేశ్వర్లు, నాగరాజు, నాగమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ

విశాలాంధ్ర-కడప క్రైం : ఇటీవలి కాలంలో లోన్ యాప్ బాధితులతో పాటు ఇతర సైబర్ క్రైమ్ నేరాల బాధితులు ఎక్కువ అవుతున్నారని, అలాంటి వారి కోసం లోన్ యాప్‌ల పైన అవగాహన కల్పించడంతో పాటు ఇలాంటి కేసులను చేధించేందుకు సైబర్ క్రైమ్ విభాగంతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా లోన్ యాప్ ద్వారా లోను తీసుకొని వుండి వేధింపులకు గురి అవుతుంటే సమీపంలోని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయండి. లేదా 1930, డయల్ 100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అనుకోని పరిస్థితుల్లో ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే తక్షణం నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, వెంటనే సంబంధిత పోలీసు అధికారులు సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. సోషల్ మీడియా లో ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, బాధ పెట్టినా, అవమానించినట్లు భావించినా వెంటనే నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఎస్పీ సూచించారు. సాంకేతికత పెరిగే కొద్దీ సైబర్ నేరాలు పెరిగే ప్రమాదం పొంచి ఉందని గుర్తుంచుకుని, అప్రమత్తంగా ఉన్నపుడే సురక్షితంగా ఉండే అవకాశం ఉందన్నారు.

సీనియర్ న్యాయవాది శాస్త్రి కన్నుమూత

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందులకు చెందిన ప్రముఖ సివిల్ క్రిమినల్ సీనియర్ న్యాయవాది గండ్లూరు ప్రభాకర్ శాస్త్రి గురువారం ఉదయం కన్నుమూశారు. పులివెందులలోని బ్రాహ్మణ వీధిలో నివాసం ఉంటున్న ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం తెల్లవారు జామున ఆయన హైదరాబాదులోని ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పులివెందుల పట్టణంలో సుమారు నాలుగు దశాబ్దాల కాలం పాటు న్యాయ వాదిగా సేవలందించారు. పులివెందుల బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పులి వెందుల పంచాయతీ కార్యాలయ న్యాయవాదిగా పని చేశారు. వివాదారహి తుడు సౌమ్యుడు అందరివాడు అయిన ప్రభాకర్ శాస్త్రి మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తంచేసిన వారిలో అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, శాస్త్రి ప్రధాన శిష్యుడు కిషోర్ కుమార్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

జీవో 1 ప్రజాస్వామ్యానికి విరుద్ధం

విశాలాంధ్ర-బద్వేల్ : రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 1 అమలు చేయాలని చూడ డం ప్రజాస్వామ్య విరుద్ధ మని తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ బాష అన్నారు. గురువారం స్థానిక సిద్దవటం రోడ్ లోని మసీదు రూములలో ఉన్న కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పక్ష తెలుగుదేశం పార్టీని అణచివేసేందుకు జీవో నంబర్ 1ని అమలులోకి తేవాలని చూడడం వైసిపి అరాచక పాలనకు నిదర్శనం అన్నారు. బ్రిటీష్ పాలకు లను గుర్తుతెస్తున్న జగన్మోహన్ రెడ్డి అధికారంలో కొనసాగితే మరోసారి ప్రజలం దరూ రాష్ట్రంలో స్వాతంత్ర కోసం పోరాడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజల కు మంచి చేసి అధికారంలోకి రావాలని ప్రతిపక్ష గొంతు నొక్కి కొత్త జీవోలు తెచ్చి అధికారంలోకి రావాలని ఆరాటపడడం అవివేకం అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మునిరెడ్డి,ఎల్లారెడ్డి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వాల్తాటి దానం తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకే సిబ్బందికి సమీక్ష సమావేశం

విశాలాంధ్ర - కమలాపురం : స్థానిక వ్యవసాయ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించిన ఆర్‌బికె సిబ్బందికి సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహా రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వారు సాగు చేసిన పంటలకు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు 75 శాతం ఈ క్రాప్ పూర్తి కావడం జరిగినదన్నారు. మిగతా 25 శాతం కూడా ఆర్‌బికె సిబ్బంది పూర్తి చేయాలన్నారు. పీఎం కిసాన్ కి సంబంధించి రైతులు తప్పకుండా ఈ కేవైసిని చేసుకోవాలని లేదంటే 13 వ విడత పీఎం కిసాన్ డబ్బులు రైతులకి జమ కావన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సరస్వతి , వీరపునాయునిపల్లి వ్యవసాయ అధికారి శ్యామ్‌బాబు, రవిశంకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నియంతృత్వ పోకడలు మానుకోండి': టీడీపీ

విశాలాంధ్ర-వేంపల్లె: ముఖ్యమంత్రి జగన్ నియంతృత్వ పోకడలు మానుకోవాలని టీడీపీ సీనియర్ నాయకుడు సబ్బీర్, మండల కన్వీనరు రామమునిరెడ్డి హితవు పలికారు. వేంపల్లె టీడీపీ కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి మాత్రం ప్రజా కంటక జీవో విధానం అవలంబిస్తూ బ్రిటిష్ పాలన విధానాన్ని తలపించే విధంగా చీకటి జీవో తెచ్చి తన నియంతృత్వ ధోరణి బయటపెట్టారన్నారు. వైసీపీ అధికారపార్టీ గడప గడపకు మన ప్రభుత్వం అని వెళ్లి ప్రజల అందరి చేత చీత్కరింపులు గురై రోజురోజుకి ఈ ప్రభుత్వం ప్రజాదరణ కోల్పోతుందన్నారు. అధికార పార్టీ ఎక్కడ సభలు నిర్వహిస్తున్న జనాలు రాకపోవడంతో డబ్బులు ఇచ్చి పథకాలు నిలిపివేస్తా మని పరోక్షంగా ప్రలోభ పెట్టి బెదిరించి జనాలను కూడకడుతున్న విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. గత 36 సంవత్సరాలుగా కుప్పం నియోజకవర్గం లో ప్రాతినిత్యము వహిస్తున్న నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా మంత్రిగా ప్రతిపక్ష నేతగా ఇప్పుడు ఎమ్మెల్యేగా ఆ ప్రాంతానికి ఎప్పుడైనా వెళ్లి వచ్చే హక్కు ఉందన్నారు. అలాంటి నాయకుని తాను ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పంలో సభలకు ర్యాలీలకు అనుమతిం చకపోవడం దారుణమన్నారు. పోలీసులు అనే చట్టాన్ని అడ్డుపెట్టుకొని నిన్న కుప్పంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిమానులపైన లాఠీచార్జీ చేయించడం హేయమైన చర్యఅన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథ్ రెడ్డి, వేంపల్లె పట్టణ శాఖ అధ్యక్షుడు ఆర్వీ రమేష్, మైనార్టీ నాయకుడుపూల బక్షు, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవికుమార్, ఐటీడీపీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ గోటూరు నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్, మైనార్టీ మండల ఉపాధ్యక్షుడు షేక్ ఇలియాస్, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాబు షరీఫ్, క్లషర్ ఇన్చార్జ్ పోతిరెడ్డి శివ,యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షం జీర్ణించుకోలేక పోతోంది: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైదుకూరు : మండలం లోని శివపురం సచివాలయం పరిధిలోని కొత్త పల్లె, శివపురం, శివపురం హరిజనవాడలు, నెల్లూరు కొట్టాలు, బిమి లింగాయ పల్లె గ్రామాలలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి సుదీర్ఘ పాదయాత్రలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టి, బడుగు, బలహీన వర్గాల సమస్యలను తెలుసుకున్న జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత వివిధ సంక్షేమ పథకాలు రూపొందించి వారికి సాయం చేస్తుంటే ప్రతిపక్ష టీడీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతోందన్నారు. వారు అధికారంలో ఉన్న ఐదేళ్లు పేదల ను పట్టించుకోలేదు. జగనన్న చేస్తున్న సాయంతో జీర్ణించుకోలేక నిందలు వేస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి వాపోయారు. అనంతరం 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమం చేపట్టారు. అధికారులు, సచివాలయ ఉద్యో గులు, వలంటీర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగారు. గత 36 నెలల్లో ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి జరిగిన లబ్ధిని తెలియజేస్తూ లబ్ధి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు మరియు అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి శూన్యం :టీడీపీ

విశాలాంధ్ర-చెన్నూరు : రాష్ట్రంలో అభి వృద్ధి లేదని అట్ట డుగు స్థానానికి చేరుకుందని టీడీపీ మండల కన్వీనర్ కల్లూరి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గురువారం చెన్నూరులోని కొత్తరోడ్డు, శ్రీరాంనగర్‌లో ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త జీవోలతో పిచ్చితుగ్లక్ పాలన సాగుతోందని అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోతోందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, మైనార్టీ నాయకులు షబ్బీర్, హుసేన్, యువ నాయకులు జడ లక్ష్మీనారాయణ, మెడికల్ స్టోర్ కృష్ణారెడ్డి, కుంచం నాగేశ్వరరెడ్డి, రాంప్రసాద్, పర్వతరెడ్డి, పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మైలవరం : రాష్ట్రములోని రైతుల సంక్షే మమే ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం అని జమ్మలమడుగు శాసనసభ్యులు డా. మూలే సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఉదయం మండల పరిధిలోని దొమ్మర నంద్యాల గ్రామంలో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకున్నా రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌కే చెందుతుందని తెలిపారు . ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ రామచంద్రారెడ్డి, నేతలు చేరెడ్డి చెన్నకేశవ రెడ్డి, మహేశ్వర రెడ్డి, వినయ్ కుమార్ రెడ్డి, యర్రబోలు భాస్కర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి,లక్ష్మి రెడ్డి, భూషిరెడ్డి, చెన్నారెడ్డి, సుబ్బిరెడ్డి, రామయ్య, వాలెంటీర్లు పాల్గొన్నారు.

నేడు కొనగవేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల మండలం ఇ-కొత్త పల్లి గ్రామ పంచాయతీ మోట్నూతల పల్లి గ్రామ శివార్లలో వెలసిన స్వయంభు కోనగవేశ్వర స్వామి దివ్యక్షేత్రం నందు శుక్రవారం పౌర్ణమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకుడు ఓబులరెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ కడప ఎంపీ అవినాష్ రెడ్డి, ఓఎస్డీ అనిల్ కుమార్ రెడ్డి, భక్తుల సహకారంతో సంవత్సరం పాటు పౌర్ణమి పూజలు చేయు సంకల్పములో భాగంగా 2022 మే నెల నుంచి పౌర్ణమి పూజలు ప్రారంభించి డిసెంబర్ నెల వరకు అనగా ఎనిమిది నెలలు పౌర్ణమి పూజలు దిగ్విజయముగా పూర్తిచేసుకుని శుక్రవారము తొమ్మిదవ పౌర్ణమి పూజలు సాయంత్రం 4 గంటల నుంచి గణపతి పూజ,ఏకవార పంచా మృత రుద్రాభిషేకము పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు.

చంద్రబాబు మోసగాడు
పండుగలా పింఛన్ల పంపిణీ- లబ్దిదారుల కళ్లలో ఆనందం- సంక్షేమానికి సర్కార్ పెద్దపీట: ఎమ్మెల్యే డా.సుధీర్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్ర ప్రభుత్వం పేదరికమే ప్రామాణికంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత పింఛన్లు మంజూరు చేస్తోందని, పింఛన్లు తొలగింపనే దుష్ప్రచారంలో ఎంతమాత్రం వాస్తవం లేదని స్థానిక ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం వైఎస్ఆర్ పింఛన్ కానుక పంపిణీ వారోత్సవాలలో భాగంగా ఎర్రగుంట్ల, చిలమకూరులో జరిగిన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మూడవ విడతతో రూ.2500 నుంచి రూ.2750కు పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం పెంచిందని గుర్తుచేశారు. ఎర్రగుంట్ల పట్టణ పరిధిలో 116 గ్రామీణ ప్రాంతాల్లో 135 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని ఎమ్మెల్యే వివరించారు. ఎర్రగుంట్ల అర్బన్, రూరల్ పరిధిలో పెన్షన్ లబ్దిదారుల సంఖ్య 8708మంది ఉండగా అందులో 7228 మంది నిన్నటి వరకు రూ.2500లు పెన్షన్ మొత్తం పొందుతున్నారని ఆయన వివరించారు. ఈ 7223 మందికి ఈ నెల నుండి పెంచిన మొత్తంతో కలిపి రూ.2750 అందిందని ఎమ్మెల్యే గుర్తుకు తెచ్చారు. వచ్చే ఏడాది జనవరి నుండి ఈ మొత్తాన్ని రూ.3వేలకు చేర్చనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రతి ఒక్కరు బాసటగా నిలిచి భవిష్యత్ ఎన్నికల్లో మరోమారు ముఖ్యమంత్రి అయ్యేం దుకు సహకరించాలని ఆయన అభ్యర్థించారు. ప్రభుత్వం పెంచి ఇస్తున్న పెన్షన్ కానుకతో పేదలు ఆత్మాభిమానంతో బతుకుత న్నారని గుర్తుచేశారు. పేద ప్రజలను ఆదుకోవాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి యజ్ఞంలా పనిచేస్తున్నారని లబ్దిదారులకు పారదర్శ కంగా సంక్షేమపథకాలు నేరుగా ఇంటికే వెళ్లే విధంగా వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చారని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయకుండా మోసం చేశాడని ఆయన దుయ్యపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పలువురు లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, పార్టీ మండల ఇన్‌చార్జి సురేంద్రారెడ్డి తో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ కమీషనర్ జగన్నాథ్, ఆర్‌ఓ గంగిరెడ్డి, అకౌంటెంట్ రమేష్, ఏఈ సురేష్‌బాబు, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, సీఓలు విమల, వసంత్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో సానేపల్లి సూర్యనారాయణరెడ్డి, ఏఓ త్రిమూర్తి రెడ్డి, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు విష్ణు,శేఖర్, సచివాలయ ఉద్యోగులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

కల్పలతారెడ్డి నియామకంపై వైఎస్సార్‌టీఎఫ్ హర్షం

విశాలాంధ్ర-పులివెందుల: వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలిగా శాసన మండలి సభ్యురాలు తమటం కల్పలతారెడ్డి నియామకంపై వైఎస్సార్‌టీఎఫ్ హర్షం వ్యక్తంచేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు సికె వెంట నాథరెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వాసి కల్పలత రెడ్డి 2021 సంవత్సరములో కృష్ణ -గుంటూరు జిల్లాల టీచర్స్ ఎమ్ఎల్‌సి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచి మొదటి మహిళా టీచర్‌గా కల్పలతారెడ్డి చరిత్ర సృష్టించారన్నారు. అంతేకాక ప్రస్తుతం ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం ద్రుష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరించడంలోముందంజలో వున్నారన్నా రన్నా రు. ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తా రని విశ్వ సిస్తూ కల్పల తరెడ్డి, అలాగే ముఖ్యమంత్రి జగన్ కు కడప జిల్లా శాఖ పులివెందుల రీజియన్ తరపున హార్థిక శుభాభినందనలు తెలియజేశారు.

KAMALAPURAM NAGARA PANCHAYATI

Procurement Tender Notice No. 30 to 41/15FCG2020-21/AE/KNP

(SHORT TENDER -1st CALL), Dated 02.01.2023

Estimated Cost (15FCG-2020-21) 12 No. work Rs. 54,71,197.00/-	
Bid Document downloading Start time	: 03.01.2023 @10.00AM
Bid Document downloading end time	: 11.01.2023@4.00PM
Last date/Time of receipt of Tender	: 11.01.2023@5.00PM

Contact: Commissioner, Kamalapuram Nagar Panchayat-9603088611

Further details can be seen@ e-Procurement market place@ www.eprocurement.gov.in Assistant Engineer, Contact No 9494161444.

Deputy Executive Engineer, Contact No. 9989539068

Sd/- Commissioner,Kamalapuram Nagara Panchayat.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



ఉగాదికి ఐదు లక్షల ఇళ్లు పూర్తి కావాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు - పేదలందరికీ పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసి, ఉగాదికి ఐదు లక్షలు ఇళ్లు పూర్తి కావాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ అధికారులను ఆదేశించారు.గురువారం వెలగపూడి సచివాలయం నుంచి రెవెన్యూ, అగ్రికల్చర్, హార్టికల్చర్, అనిమల్ హస్బండ్రీ, హౌసింగ్, విలేజ్, వార్డ్ సెక్రటేరియట్ గ్రీవెన్స్, గడపగడపకు మన ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ పథకాల అమలు పై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా చీఫ్ సెక్రటరీ డా.జవహర్ రెడ్డి సమీక్షించారు.అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హల్ నుండి జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్, డిఆర్ ఓ సత్యనారాయణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య సంపద యువతలో స్వయం ఉపాధి కోసం ఫిష్ ఆంధ్ర మినీ ఫిష్ రిటైల్ ఔట్లెట్" లు ప్రతి మండలంలో ఒకటి చొప్పున ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిఆర్డిఏ పిడిని కలెక్టర్ ఆదేశించారు. రబీ సీజన్ ఈ క్రాప్ బుకింగ్, పీఎం కిసాన్ ఈకేవైసీ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సూచించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరైన పనులు గ్రౌండింగ్ పురోగతి కనిపించాలని సూచించారు.

పంచాయతీ సెక్రెటరీలకు సోకజ్ నోటీసులు

విశాలాంధ్ర -గుర్రంకొండ: జగనన్న పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించలేదని సెక్రటరీలకు సోకాజ్ నోటీసును ఎంపీడీవో వెంకటేశ్వర్లు గురువారంజారీ చేశారు. ఆయన మాట్లాడుతూ గుర్రం కొండ సచివాలయం 1 బ్రహ్మానంద రెడ్డి గుర్రంకొండ సచివాలయం 2 నిస్సార్ అహ్మద్ కంద్రిక పంచాయతీ సెక్రెటరీ మనీ కుమార్ లకు సోకజ్ నోటీసులు ఇచ్చామని ఆయన అన్నారు ఈ నెల నాలుగో తారీఖున గుర్రంకొండ సచివాలయం నందు కొత్త పెన్షన్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్పీటిసి ఎంపీలను ఆహ్వానించకుండా ప్రోటోకాల్ పాటించలేదని ఎందుకు ఆహ్వానించలేదు ప్రోటోకాల్ పాటించలేదని రెండు రోజుల లోపల వివరణ ఇవ్వాలని ఆయన కోరారు.

సర్పంచ్ చేతుల మీదుగా పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర-కెవిపల్లి: సర్పంచ్ రత్నాకర్ రెడ్డిచేతుల మీదుగా పెన్షన్ లుపంపిణి చేయడం జరిగింది.కె.వి పల్లి మండలంలోని ఎం.వి పల్లి గ్రామంలో అర్హులైన 15 మంది కి నూతన పెన్షన్ లు మంజూరు అయ్యాయి.ఈ సందర్భంగా సర్పంచ్ రత్నాకర్ రెడ్డి, ఎంపీటీసీ ఈశ్వరయ్య వైస్సార్సీపీ నాయకులు రెడ్డెప్ప రెడ్డి లు మాట్లాడుతూ కులం, మతం, పార్టీ అని తేడా లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శివ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

విశాలాంధ్ర- మదనపల్లి : కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని మదనపల్లె బార్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ సెబ్ ఎస్ఐ రాజశేఖర్ గురువారం అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి ఎస్సై కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. బి.కొత్తకోట మండలం, పత్రవారిపల్లెకు చెందిన నరసింహులు(45), నాగరాజు(46) లు కలిసి కర్ణాటకలో రెండు కేసుల మద్యం తక్కువ ధరకే కొనుగోలు చేశారన్నారు. ఆ మద్యాన్ని సంచుల్లో దాసుకుని అక్రమంగా ఆంధ్రకు తీసుకువస్తుండగా, మార్గ మధ్యలో గట్టు క్రాస్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకుని మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరి వద్ద పట్టుబడిన మద్యం విలువ సుమారు 20,000 ఉంటుందన్నారు. నిందితులను స్టేషన్కు తరలించి విచారణ అనంతరం వారిపై అక్రమ మద్యం తరలింపు కేసు నమోదు చేసి అరెస్టు చేశామన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది హరి, చంద్ర, వేణు తదితరులు ఉన్నట్లు తెలిపారు.

లారీ ఢీకొని హమాలీకి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - మదనపల్లి : టమాటా మార్కెట్లో ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొనడంతో పౌరసరఫరాల శాఖ గూడెంలో పనిచేసే హమాలీ తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాలు.. మదనపల్లి పట్టణం రామనగర్ కాలనీలో కాపురం ఉంటున్న భరత్ 29 మదనపల్లి టమాటా మార్కెట్ యార్డుకు సమీపంలో ఉన్న ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ గోడౌన్లో హమాలీ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం విధులకు వెళ్లి సాయంకాలం ఇంటికి వస్తుండగా టమాటా మార్కెట్లోని ఓ లారీ వేగంగా వచ్చి హమాలి బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ బాధితున్ని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించగా, ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో వారు రుయాకు వెళ్లారు. ఘటనపై రెండవ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రమోహన్ తెలిపారు.

మీ పింఛన్ మీ ఇంటి వద్దకే

విశాలాంధ్ర- నందలూరు: అవ్వ, తాత, వికలాంగులు, వితంతువులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా మీ ఇంటి వద్దకే మీ వైయస్సార్ పింఛన్ ను చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దేనని ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం నాగిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నాగిరెడ్డి పల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో 38 మందికి నూతనంగా మంచూరైన వైయస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. పింఛన్ను 2500 నుంచి 2750 కు పెంచి అవ్వ , తాతలకు, దివ్యాంగులకు, అక్క చెల్లెమ్మలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సౌభాగ్యమ్మ, వక్ఫ్ బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి నడివీధి సుధాకర్, మండల కో ఆప్షన్ సభ్యులు కలీం, ఉపాధ్యక్షులు అనుదీప్, హిమగిరినాథ్ యాదవ్, తుమ్మల శ్రీధర్, పాల్గొన్నారు.

ఓవైపు ఇస్తున్నారు.. మరోవైపు తీస్తున్నారు

పింఛను రాకపోతే అనాథ శరణాలయాలే గతి-దయనీస్థితిలో పండుటాకులు

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలంలో పండుటాకులు (పెన్షన్ దారుల) పరిస్థితి దయనీయంగా మారింది. మండల వ్యాప్తంగా లబ్ధిదారులు పెన్షన్లు కట్ చేయడంతో ఇక మాకు అనాథ శరణాలయాలే గతి అంటూ లబోదిబోమంటున్నారు. ఓవైపు ప్రభుత్వం కొత్త పెన్షన్లు ఇస్తున్నామని ప్రచారం చేస్తూనే మరోవైపు పెన్షన్ల కూత విధిస్తుండడం అంతా ఓ మాయగా సాగిపోతోందని పెన్షన్లు కోల్పోయిన లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. గురువారం రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున్ రెడ్డి కొత్తగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పెన్షన్లను కో ఆప్షన్ నెంబర్ కలీం భాష తదితరులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి అర్హునికి పెన్షన్ అందిస్తోందని తెలిపారు. అయితే గత 20 సంవత్సరాల నుండి అర్హులుగా ఉన్న పెన్షన్దారులు కేవలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోని అనర్హులుగా మారారా అని పెన్షన్ కోల్పోయిన లబ్ధిదారులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఉదాహరణకు సుండుపల్లి మండలం ముదుంపాడు గ్రామ పంచాయతీలోని పరికిబండ తండాలో సుమారు 7మంది పెన్షన్ దారులకు పెన్షన్ కట్ చేయడంతో పండుటాకులు కూలి పనికి వెళ్లలేక మూడు పూటల తినేందుకు తిండి లేక అవస్థలు పడుతున్నారని స్థానికులు తెలిపారు. ప్రతిరోజు సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న కోల్పోయిన పెన్షన్ల గురించి సమాధానం చెప్పే నాథులే కరువయ్యారని మండల వ్యాప్తంగా లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదంతా తెలిసిన అధికారులు పాలకులు పట్టించుకోకపోవడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి పెన్షన్లు కోల్పోయిన లబ్ధిదారులది. పేదల ప్రభుత్వం, సంక్షేమ పాలన, నవరత్నాలు అంటూ ప్రజలకు మోసం చేస్తున్నారని జోరుగా విమర్శలు వస్తున్నాయి.

20ఏళ్ల నుంచి వస్తున్న పెన్షన్ కట్ చేశారు

20 ఏళ్ల నుండి వస్తున్న పెన్షన్‌ను ఈ ప్రభుత్వంలో తొలగించారని సుండుపల్లి మండలం పరికిబండ బిడికికు చెందిన బాధితురాలు మూడే రాజమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యం కారణంగా అష్ట కష్టాలు పడుతున్నాను. తొలగించిన పెన్షన్ తిరిగి వచ్చేలా చూడాలని ప్రభుత్వాన్ని ఆమె కోరారు. మాలాగే మా ఊరిలో చాలామంది లబ్ధిదారులకు పెన్షన్లు తొలగించారు. వారి పరిస్థితి దయనీయంగా మారిందని ఆమె తెలియపరిచారు.

రాజమ్మ పెన్షన్ కోల్పోయిన బాధితురాలు

యథేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

విశాలాంధ్ర-రామసముద్రం: అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో వాల్టా చట్టానికి అడుగడుగునా తూట్లు పొడుస్తున్నారు ప్రకృతి సంపదను ధ్వంసం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా జరుగు తోంది మండలంలోని పూలపాడు పంచాయతీ ఏటూరు చెరువులో గడచిన రెండు రోజుల నుండి జెసిబి లతో పది ట్రాక్టర్లు పైగా మట్టిని తరలిస్తున్నాయి. అయినా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని దిన్నెపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని మండిపడుతున్నారు. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్ గిరీష స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు పర్యటనలపై కుట్రలు

విశాలాంధ్ర -రాజంపేట : ఓటమి భయంతోనే అధికార పార్టీ టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ను అడ్డుకోవాలని కుట్రలు చేస్తోందని ప్రముఖ విద్యావేత్త, టిడిపి రాజంపేట సీనియర్ నాయకులు చమర్తి జగన్ రాజు పేర్కొన్నారు. గురువారం రాజంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. చమర్తి జగన్ రాజు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజక వర్గమైన కుప్పంలో పర్యటించేం దుకు వెళ్తే అధికార పార్టీ నేతలు, పోలీసులు అడుగడుగునా అడ్డంకులు సృష్టించడంతో పాటు తమ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల పై పోలీసులు అతిదారుణంగా లాఠీ ఛార్జ్ చేసి తీవ్రంగా గాయపర్చడం దారుణమన్నారు. కుప్పంలో పోలీసులే ఓవర్ యాక్షన్ చేసి అతి ఉత్సాహం ప్రదర్శించారని ఆరోపించారు. ఎంత అణచివేయాలని అనుకుంటే ప్రజలు అంత ప్రభుత్వం పై ఉవ్వెత్తున లేచి తిరగబడతారన్నారు. అధికార పార్టీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా చంద్రబాబు నాయుడు పర్యటనలు కొనసాగుతున్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నా, ప్రతిపక్ష నేతగా ఉన్నా ఎల్లప్పుడూ ప్రజాక్షేత్రంలో ఉంటూ తెలుగువారికి అండగా నిలుస్తున్నారని తెలిపారు.

జిఓ 1861 రద్దు చేయాలి :సిపిఐ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: ర్యాలీలను, ఉద్యమాలను అనుచడానికి నూతన సంవత్సర కానుకగా ర్యాలీలు రోడ్ షోలను నిషేధిస్తూ జిఓ 1861 తీసుకురావడం దుర్మార్గమని సిపిఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పెనగలూరు సిపిఐ మండల కార్యదర్శి గానుగపెంట ఆదినారాయణ ఆధ్వర్యంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య, డిహెచ్పిఎస్ నియోజకవర్గ అధ్యక్షులు మోడి శివయ్య తాసిల్దారు శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వానికి కన్నా ఘోరమైన ప్రభుత్వమని విమర్శించారు. రాజ్యాంగంలో ఇచ్చిన వాక్ స్వాతంత్రాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని తీవ్రంగా విమర్శించారు. ప్రతిపక్ష పార్టీలకు నిరసన చేసే హక్కు ఉందన్నారు. వైసీపీ పార్టీ గడపగడపకు వైసీపీ ప్రభుత్వం వందలాది మందితో ర్యాలీలకు ప్రదర్శనలకు ఎలా పర్మిషన్ ఇచ్చారని నిలదీసి ప్రశ్నించారు. నిబంధనల పేరుతో అవ్వ తాతలకు నోటీసులు ఇచ్చి పింఛన్లు కోత విధించడం దారుణం అన్నారు. పెనగలూరు సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఇ. లక్ష్మీనారా యణ, రేపూరి శంకరయ్య తదితరులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

నూతన మసీదు ప్రారంభం

విశాలాంధ్ర-రామాపురం: మండలం లోని హసనాపురంలో ముస్లింలు నూతనం గా నిర్మించిన జమియా మసీదును గురువారం ప్రభుత్వ సర్కార్జి ముస్లిం మత పెద్దలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో మసీదును పూర్వం రాళ్లతో నిర్మించారని ఆ మసీదు వర్షం వచ్చే పూర్తిగా తడిసిపోతున్నందన్నారు. గ్రామంలోని పెద్దలందరూ మసీదు నూతనంగా నిర్మాణం ఏర్పాటు చేసుకోవడం కోసం సమావేశమై ఈ మసీదు నూతనంగా నిర్మించుకోవడానికి గ్రామంలోని ముస్లింలు సోదరులు కాకుండా కడప, రాయచోటి, బొంబాయి. గల్ఫ్ దేశాల్లోనే ఉన్న తమ సమీప బంధువులైన ముస్లిం సోదరుల నుంచి మసీదు నిర్మాణం కోసం ఆర్థిక సాయం అందించారని వారు అన్నారు. ఈ మసీదు నిర్మాణం కోసం వారి వారీ స్తోమతను బట్టి సహకారం అందించాలని వారు తెలిపారు. ఈ మసీదు 2022 ఫిబ్రవరి నెల 22వ తేదీన మసీద్ నిర్మాణాలు ప్రారంభించి గురువారం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ మసీదు నిర్మాణం పూర్తి కావడంతో ముస్లిం సోదరులు చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టనానికి చెందిన ప్రభుత్వ సర్కార్జి ముస్లిం మత పెద్దలు, స్థానిక ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

చంద్రబాబును అడ్డుకోవడం అప్రజాస్వామికం

విశాలాంధ్ర-పీలేరు: రాష్ట్రంలో సాగుతున్న ప్రజా వ్యతిరేక పాలనను ప్రజలు 'ఛీ' కొడుతూ చంద్రబాబు నాయుడు పర్యటనలకు, సభలు, రోడ్ షోలకు లక్షలాదిగా ప్రజలు కదలి వస్తుంటే ఓర్వలేక జగన్ రెడ్డి రాష్ట్రంలో అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తున్నాడని రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ కార్యదర్శి కుప్పం రవిచంద్రా రెడ్డి అన్నారు.పీలేరు నియోజకవర్గంలోని కెవిపల్లి మండలంలో టీడీపీ మండల అధ్యక్షురాలు గీతమ్మ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు భారీ సంఖ్యాలో పాల్గొన్ని నిరసన కార్యక్రమం చేపట్టారు. కుప్పం రవిచంద్రా రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సభలను అడ్డుకు నేందుకు జగన్ రెడ్డి జీవో తెచ్చి రాజ్యాంగ ఉల్లంఘు నకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి సాగిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక చర్యలను ప్రజాస్వామిక వాదులందరూ ముక్తకంఠంతో ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రం రెడ్డి, ద్వారకనాథ నాయుడు, జీవీ. రమణ, ధనంజ య్య, క్రిష్ణయ్య, రెడ్డెప్ప నాయుడు, రాజశేఖర్ నాయుడు, రెడ్డెప్ప రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ ఖండన

విశాలాంధ్ర-పీలేరు: కుప్పం నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రతిపక్ష నాయ కులు చంద్రబాబు నాయుడు పర్యటనను కుప్పంలో పోలీసులు అడ్డుకోవడాన్ని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ గురువారం తీవ్రంగా ఖండించారు. రోడ్లు, ప్రదర్శనలను నిషేధించే జిఓను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకుడిని సొంత నియోజకవర్గంలో తిరగకుండా అడ్డుకోవడం గంటకుపైగా రోడ్డుపైనే నిలబెట్టడం అప్రజాస్వామికమని తెలిపారు. పౌరుల ప్రాథమిక హక్కులకు తీవ్ర విఘాతమని, తక్షణం నల్ల జిఓ 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు రక్షణ కల్పించే పేరుతో ప్రజలపైనే దాడులు, లాఠీఛార్జీలు చేయడం అమానుషమని వివరించారు. దాడిలో మహిళ స్పృహ తప్పిపోయిందని, ప్రభుత్వమే శాంతి భద్రతలకు విఘాతం కల్పించడం గర్హనీయమని తెలిపారు. తక్షణం ఆంక్షలు ఎత్తివేసి శాంతియుతంగా, సామరస్య పూర్వకంగా సభలు, సమావేశాలు జరిగేందుకు పోలీసు యంత్రాంగం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు.

బైరి నరేష్‌పై పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర - రామాపురం : హిందూ దేవతలు కించపరిచ మాట్లాడి హిందువుల మనోభావాలను కించబరే విధంగా మాట్లాడిన బైరి నరేష్ పై పీడి యాక్టి కేసు నమోదు చేయాలని మండల మాజీ ఎంపీపీ మండల కన్వీనర్ గడికోట జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. బైరి నరేష్ ను పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి శిక్షించాలని రామాపురం మండల నాయకులు మండల ప్రజలు అన్నారు. ఇలాంటి మాట్లాడడం ఎంతో బాధాకరమని భక్తులు అయ్యప్ప మీద ఎంతో నమ్మకముతో ఉపవాసాలు ఉంటూ ఆ అయ్యప్ప స్వామి లక్షలాది భక్తులు అయ్యప్ప కొండకు వెళ్లి మొక్కులు చెల్లించుకుంటూ ఎంతో భక్తిగా వెళుతున్న స్వాములందరినీ ఇలా కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతో బాధాకరమని అయ్యప్ప భక్తులందరూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, జడ్పిటిసి మాసన వెంకటరమణ, నల్లగుట్ట పల్లి సర్పంచ్ అయోధ్య పురం నాగభూషణ్ రెడ్డి, వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగం జనరల్ సెక్రెటరీ సూరం వెంకటసుబ్బారెడ్డి, మురళీధర్ రెడ్డి, కర్ణపు రామ్మోహన్ రెడ్డి, వీరారెడ్డి, చిన్న రెడ్డి, సత్య యాదవ్, రామాపురం మండలం అయ్యప్ప స్వామి భక్త సేవాసమితి పాల్గొన్నారు.

ప్రభుత్వ చీకటి జీవోలను తగలబెట్టిన టిడిపి శ్రేణులు

విశాలాంధ్ర- బి కొత్తకోట : రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన చీకటి జీవో నెంబర్ వన్ సంబంధించిన పత్రాలను గురువారం టిడిపి శ్రేణులు స్థానిక జ్యోతి బస్టాండ్ లో తగలబెట్టారు మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ నారాయణస్వామి రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సభలు సమా వేషాలు నిర్వహించే హక్కు ప్రజలకు ఉంటుందని దాన్ని హరించడం అన్యాయమని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన తెలియజేశారు బుధవారం కుప్పంలో పర్యటించిన మా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నీ అడ్డుకోవడం తగదని ఈ సంఘటన ప్రజాస్వామ్యానికే మాయని మచ్చగా మిగిలిపోతుందన్నారు . ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బంగారు వెంకటరమణ ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్ నాయకులు కనకంటి ప్రసాద్ సుకుమార్ ఎండి మస్తాన్ పాగుండ షమీవుల్లా.హుస్సేన్ ఖాన్ . దేవుడు నాగరాజు. కుడుము రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

కోడిపందేలు నిర్వహిస్తే చర్యలు: ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లాలో కోడిపందేలు, పేకాట, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు తెలిపారు. గురువారం ఎస్పీ కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో అసాంఘిక కార్యక్రమాల నిర్వహణపై ఎస్పీ తీవ్రస్థాయిలో స్పందించారు. సంక్రాంతి పండుగ సమీపిస్తున్న తరుణంలో ఇప్పటికే పేకాట, కోడి పందేలు, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే స్థావరాలను గుర్తించామన్నారు. ఆయా ప్రదేశాలలో ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా గతంలో కోడి పందాలలో పాల్గొన్న వారిని గుర్తించి వారు తిరిగి కోడి పందేలలో పాల్గొనకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రెవెన్యూ అధికారుల ఎదుట బైండోవర్ చేసేలా చర్యలు చేపట్టామన్నారు. క్షేత్రస్థాయిలో పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎలాంటి అసాంఘిక కార్యకలాపాల లో పాల్గొన్న వారిని ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. పోలీసుల హెచ్చరిక లను వీడి ప్రవర్తించిన వారిని న్యాయస్థానం ఎదుట హాజరు పరిచి చట్టపరమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాల కారణంగా ఆర్థికం గా నష్టపోతారని, తద్వారా కుటుంబ కలహాలు వస్తుంటాయన్నారు. అలాగే సులభంగా డబ్బులు సంపాదించడానికి, దొంగతనాలు చెయ్యడానికి అవకాశం ఉంటుందన్నారు. వీటి వల్ల పరోక్షంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశం ఉందన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించే విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

జీవో నెంబర్ ఒకటి వెంటనే రద్దు చేయాలి

విశాలాంధ్ర - రాజంపేట: కుప్పంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యట నను పోలీసులు అడ్డుకోవడంపై గురువారం రాజంపేటలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసనగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నంబర్ 01 కాపీలను చింపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు., ఈ సందర్భంగా బత్యాల గారు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గమైన కుప్పంలో ఆయన పర్యటించడానికి వెళితే పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గపు చర్య అని మండిపడ్డారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఇలానే అడ్డుకొనింటే నువ్వు గాని, మీ నాన్న రాజశేఖర్ రెడ్డి గాని,మీ అమ్మ విజయమ్మ గాని మీ చెల్లి షర్మిల కానీ పాదయాత్ర చేసుండే వాళ్ళ అని ప్రశ్నించారు.రాష్ట్రంలో రోడ్ షో చేయకూడదని కొత్తగా తెచ్చిన జీవో 01 నీ వెంటనే రద్దు చేసి చంద్రబాబు నాయు డుకి తక్షణమే క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, నియోజకవర్గంలోని అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు...



విశాలాంధ్ర -మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డ సంఘటన గురువారం సాయంత్రం బి.కొత్తకోట మండలంలో జరిగింది. ఘటనకు సంబంధించి బి కొత్తకోట ఎస్సై రామ్మోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. ములకలచెరువు మండలం, దేవల చెరువు పంచాయతీ, రాజుగారిపల్లికి చెందిన మహీంద్రా 23 సొంత పని మీద ద్విచక్ర వాహనంలో బి.కొత్తకోటకు వచ్చాడు. అక్కడ పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులో వెళుతుండగా బీ కొత్తకోట సమీపంలోని మలుపు వద్ద బైకు అదుపుతప్పి పడి యువకు డికి తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది చతగాత్రున్ని చికిత్సల నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అతని పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్ల సలహా మేరకు కుటుంబీకులు అతని వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బి.కొత్తకోట ఎస్ఐ తెలిపారు.

అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికి పనిచేస్తున్న సీఎం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలం గాణలో ఉన్న అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి పనిచేస్తున్నారని జనసేన పార్టీ నాయకులు గంధంశెట్టి దినకర బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పాత్రికేయుల సమా వేశం ఏర్పాటు చేసి మాట్లాడా రు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో పవన్ కళ్యాణ్ ను సీఎం కాకుండా అడ్డుకోవడం కోసం జగన్మోహన్ రెడ్డి కెసిఆర్ డైరెక్షన్లో కుట్రలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. బిఆర్ఎస్‌లో ఏపీ నేతలు చేరడం జగన్ ప్రధాన కారుకులని నిప్పులు చెరిగారు. 2019 ఎన్నికలలో కెసిఆర్ అందించిన ఆర్థిక సహాయంతో గెలిచారన్నారు. 2024 ఎన్నికలలో జగన్‌కు ఓటమి ఖాయమన్నారు. కెసిఆర్, జగన్ లు ఎన్ని కుట్రలు చేసినా పవన్ కళ్యాణ్ విజయాన్ని ఎవరు ఆపలేరన్నారు.

మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర-నందలూరు: ఈనెల 9వ తేదీ నుండి రాజంపేట టీడీపీ సీనియర్ నాయకులు చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో నందలూరు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర బీసీ నాయకులు సమ్మెట శివప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ అరవ పల్లె జిల్లా పరిషత్ క్రీడా మైదానంలో హార్డ్ టెన్నిస్ బాల్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ను సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ పోటీలలో విజేతలకు 30వేలు, రన్నర్స్ కు 20వేల నగదు బహుమతి, ప్రతిరోజు మేన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు ఉంటాయని తెలిపారు .టోర్నమెంట్లో పాల్గొనదలచిన క్రీడాకారులు ఇటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా తమ జట్టు పేరును ఈనెల 7 వ తేదీలోగా నమోదు చేసుకోవాలన్నారు. పోటీలలో పాల్గొన దలచిన జట్టు 9000527227, 9160608754 నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఏపీలో బ్రిటిష్ పాలన

- చీకటి జీవో 1ని రద్దు చేయాలని మోకాళ్లపై నిరసన
- వామపక్షాల డిమాండ్

విశాలాంధ్ర - సుండుపల్లె : ఏపీలో బ్రిటిష్ పాలన సాగుతోందని, చీకటి జీవో1ను రద్దు చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సుండుపల్లి బస్టాండ్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట మోకాళ్ళ మీద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విశ్వనాథ నాయక్, టీడీపీ, బిజెపి, జనసేన, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రజాస్వామ్యం ఖూని అవుతోందని రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించకుండా జీవోలను తెచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అన్నారు. 175 కు 175 స్థానాలు మనవి అని చెప్పుకున్న ముఖ్యమంత్రి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను ప్రజా సంఘాలు ప్రతిపక్షాలు వామపక్షాలు బహిరంగం చేసే ప్రజలకు తెలియజేస్తున్నాయి కాబట్టే, కేవలం బహిరంగ సభలను ర్యాలీలను అడ్డుకోవడం హాస్యస్పదంగా ఉందని తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వం యొక్క తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకు జీవో నెంబర్ ఒకటిని తీసుకువచ్చారని ఎద్దేవ చేశారు. ప్రజా వ్యతిరేక పాలన ఏపీలో త్వరలో ముగిస్తుందని ధ్వజమెత్తారు. మరో మారు వైకాపా అధికారంలోకి వస్తే పీల్చే గాలి నడిచే రోడ్డును సైతం నిర్బంధించే పరిస్థితులు వస్తాయని రాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాలేపాటి శివరాం నాయుడు, చంద్రశేఖర్ రాజు, సురేష్ కుమార్ నాయుడు, మాజీ ఎంపీటీసీ మోహన్‌బాబు నాయుడు, బిజెపి నాయకులు జగదీష్, వెంకట్రామరాజు, వెంకట్రామరాజు, జనసేన నాయకులు రెడ్డి రాణి, ఒంటెరు రాజా రామ శ్రీనివాసులు, సలీం, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు పల్లం నాగేంద్ర, నాగరాజా, ఎమ్మార్పీఎస్ నాయకులు మహదేవ, రైతు సంఘం నాయకులు సుబ్బరామరాజు, మాల మహానాడు నాయకులు గాలి ప్రతాప్, వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మండల కార్యదర్శి మల్లికార్జున నాయక్, అఖిల భారత విద్యార్థి సమైక్య మండల కార్యదర్శి ఆసిఫ్, ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య నాయకులు నవీన్ కుమార్ పాల్గొన్నారు.

నల్ల చట్టాలతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని ఆపలేరు

జిఓ కాపీలను దగ్ధం చేసిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నల్ల చట్టాల జిఓ కాపీలను తెలుగుదేశం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు.పీలేరు పట్టణంలోని టీడీపీ కార్యాలయం ,(వేణు మహల్)ల్లో కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకొని సభలు సమావేశాలు పెట్టడానికి వీల్లేదు అంటూ పోలీసులు అడ్డుకున్న తీరుకు నిరసన తెలియ జేశారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక నల్ల చట్టాలతో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని ఆపలేరని అన్నారు.ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన ప్రజలు టీడీపీ కి బ్రహ్మరథం పడతారని అందుకు సమయం ఆసన్నమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి బాబురెడ్డి, వి. శ్రీకాంత్ రెడ్డి,మల్లెల రెడ్డిబాషా, పురం రామమూర్తి, డి.సురేష్ కుమార్ రెడ్డి,వై . రెడ్డెప్ప రెడ్డి,ఎస్. అమరనాధ రెడ్డి, పి. లక్ష్మికర్,కె . శ్రీనాథ రెడ్డి, వసంతల రాజా,వరంపాటి రెడ్డెప్ప రెడ్డి,చాపల సురేంద్ర, ఆకులవారిపల్లి రవికుమార్,స్పోర్ట్స్ మల్లి, ముబారక్, ఎం. అమరనాధ రెడ్డి,జాఫర్, షౌఖత్, రహంతుల్లా, సుభాష్, పురుషోత్తం రెడ్డి,డి. వెంకట రమణ రెడ్డి, సామియానా జయచంద్ర రెడ్డి, రెడ్డి ముని,గోవర్ధన్ రెడ్డి,చాన్ బాషా,వై .అప్పస్వామి, ఒ. భాస్కర, శంకర, హనీఫ్, కేజీన్ రెడ్డిబాషా, మహమ్మద్ పీర్, గూడరేవు పల్లి, అన్నారెడ్డి బాబురమేష్, అబిద్, ఆలీ, సుబ్బయ్య, మహేష్, కప్పరం చంద్రయ్య, గూడరేవుపల్లి నాగరాజ,చెన్నారెడ్డి కాలనీ రమణ, మురళి, మునాఫ్, మస్తాన్, నాగరాజ, సందీప్, క్రాంతి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

జిల్లా ఆస్పత్రిలో రోగులకు అన్నదానం

విశాలాంధ్ర - మదనపల్లి : మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో గురువారం శ్రీవెంకటసాయి అన్నదాన సేవ ట్రష్టు నిర్వాహకులు రోగులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రష్టు నిర్వాహకులు మాట్లాడుతూ.. మదనపల్లి జిల్లా ఆసుపత్రిని నమ్ముకుని సుమారు 50 కిలోమీటర్ల చుట్టూ ఉన్న పేద ప్రజలు ఇక్కడికి చికిత్సల కోసం వస్తుంటారన్నారు. ఆస్పత్రికి వివిధ ప్రాంతాల నుంచి చికిత్సకోసం వచ్చిన రోగులు ప్రధమ చికిత్సలు పొంది మెడికల్, ల్యాబ్, ఎక్స్ రే, స్కానింగ్ రిపోర్టులు ఇచ్చేవరకు వేచి ఉంటారు. ఈ క్రమంలో మధ్యాహ్న సమయంలో రోగులు భోజనాల కోసం నానా కష్టాలు పడుతుంటారు.రోగులకు మధ్యాహ్నం సమయంలో అస్పత్రి పరసరాల్లో భోజనాలు దొరకడం కష్టంగా మారడమే కాకుండా . ప్రయివేట్ హెూటళ్లకు వెళితే జేబులకు చిల్లులు పెడుతారని పస్తులతో కాలయాపన చేయాల్సిన పరిస్థితి. ఆస్పత్రిలో రోగుల కష్టాలను గుర్తించిన పట్టణానికి చెందిన వెంకట సాయి సేవ అన్నదాన ట్రష్టు రోగులకు రోజు మధ్యాహ్నంఉచితంగా అన్నదానం చేయడానికి ముందుకు వచ్చి గురువారం నుంచి అన్నదానం చేయడం ప్రారంభించినట్లు వారు తెలిపారు.

కలెక్టరేట్ ముఖద్వారం వద్ద జాతీయ జెండా ఏర్పాటుకు చర్యలు

- ఆ పనులను పరిశీలించిన కలెక్టర్ గిరీష్ పిఎస్
- త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ ముఖ ద్వారం వద్ద అతిపెద్ద 102 అడుగుల స్తంభం పైన జాతీయ జెండా ఏర్పాటుకు చురుగ్గా జరుగుతున్న పనులను జిల్లా కలెక్టర్ గిరీష్ పిఎస్ పరిశీలించారు. 102 అడుగుల ఎత్తులో జెండా ఆవిష్కరణ కోసం చేపట్టిన... ఆ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్ ను కలెక్టర్ ఆదేశించారు. జెండా కింద ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన పనులన్నీ త్వరితగతిన చేపట్టాలని సంబంధిత ఇంజినీర్లకు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ భాష, మున్సిపల్ కమిషనర్ రాంబాబు, తహసీల్దార్ రవి శంకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జాతీయ రహదారుల పనులకు సంబంధించి భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చే యాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. గురువారం అన్ని జిల్లాలో జరు గుతున్న జాతీయ రహదారులు పనులకు సంబంధించిన భూ సేకరణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, జేసిలతో ఆంధ్రప్రదేశ్ రవాణా రోడ్లు, భవనముల శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రద్యుమ్న పి.ఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.అన్నమయ్య జిల్లా కలెక్టరేట్లో మినీ విసీ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారుల కోసం భూసేకరణ సంబంధించి 656.50 హెక్టార్ల భూమి సేకరించాల్సి ఉంది. ఇందులో 350.094 హెక్టార్ల ప్రభుత్వ, ప్రైవేట్ భూమి హ్యాండ్ ఓవర్ చేయడం జరిగిందని, మిగిలిన భూమిని భూసేకరణ త్వరగా చేయాలని సూచించారు. 3ఏ, 3డీ, 3జి అవార్డు పెండింగ్ లేకుండా ఈ ప్రక్రియలను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గడపగడపకు మన ప్రభుత్వం ప్రజల పాలిట వరం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు జరుగుతున్న తీరును పరిశీలించడంతోపాటు స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా నిర్వహించే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజల పాలిట వరం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం కోడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో మూడవ గ్రామ సచివాలయ పరిధిలోని జగడంపల్లి, బాలాజీ నగర్ తదితర ప్రాంతాలలో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి అప్యాయంగా పలకరించి జగనన్న పథకాలకు సంబంధించిన బుక్ లెట్ అందజేసి వారిలో చైతన్యం తీసుకువచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలు అందాయా లేదా అని స్వయంగా స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో అనేక పథకాలు ప్రవేశ పెట్టడం ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని సంతృప్తి పొందటం గొప్ప విషయం అన్నారు. సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో దేశంలోనే ఏపీ ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజల్లో వైసీపీకి ఊహించని ఆదరణ లభించడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడక అభివృద్ధి నిరోధకులుగా నిలిచిపోయారన్నారు. ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు. వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి,తాహశీల్దారు బి.రామమోహన్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కామేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఇ కెవి రమేష్, హౌసింగ్ ఎఇ మురలికృష్ణ,పిఆర్ ఎఇ ఎస్ఎం భాష, జెడ్పిటిసి రత్నమ్మ, సర్పంచి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి,ఎంసి కృష్ణయ్య మండల ప్రవీణ్ కుమార్,ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు జనార్దన్ రాజు, మల్లికార్జున, ఆంజనేయులు, రౌఫ్, తొండం రాజేంద్ర రాజగోపాల్, చంద్రశేఖర్, శ్రీరామ్ వినోద్, కృష్ణారెడ్డి, వినోద్ కన్నా, డివి రమణ, సిద్దయ్య, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు,ఆశా కార్యకర్తలు నాగరత్నమ్మ,విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఝురికోన ప్రాజెక్టు కాల్వలు పూర్తయ్యేనా...?

సాగునీటి కోసం రైతులఎదురుచూపులు

విశాలాంధ్ర-సుండుపల్లి : కరువు ప్రాంతమైన మండల రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందనే ఉద్దేశ్యంతో బాహుదా నది పరీవాహక ప్రాంతం ఎగువ భాగమైన ఝరికోన ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారు పది సంవత్సరాలు పూర్తయినా ఇప్పటికీ సాగు నీటి కాలువల నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టు ఏదైనా రాష్ట్రంలో ఉందంటే అది ఝరికోన ప్రాజెక్టు అని చెప్పొచ్చు. ప్రాజెక్టు పూర్తి అయినప్పటి నుంచి పది సంవత్సరాల్లో పూర్తిస్థాయిలో నిండి మొరవ రావడం ఒక్కసారి మాత్రమే దీంతో ఆ ప్రాజెక్టు దిగువ భాగాన ఉన్న ఆయకట్టు దారులు ఎంతో సంతోషపడ్డారు. ఇక తమ పొలాలు బీళ్ళు పెట్టవలసిన అవసరం లేదని కలలు కన్నారు. అయితే వాళ్ళు కన్న కలలు కలగానే మిగిలిపోయాయి. కాలువలు ఊసే లేకపోవడంతో వాళ్ల పొలాలు బీళ్లుగాన్లె మిగిలిపోయాయి. ఈ ప్రాజెక్టు కాలువలు పూర్తయితే సుమారు పదివేల ఎకరాలు సాగవుతుంది. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఝరికోన ప్రాజెక్టు నిండు కుండలా మారింది అయితే ఇప్పటికైనా నీటి కాలువల పనులకు మోక్షం ఎప్పుడొస్తుందా అని రైతులు ఎదురుచూస్తున్నారు. కరువంటే టక్కున గుర్తుకొచ్చే ప్రాంతం ఏదైనా ఉందంటే రాయలసీమ అందులో బాగా వెనుకబడిన ప్రాంతం సుండుపల్లి అని చెప్పొచ్చు రాయచోటి నియోజకవర్గంలోని సంబేపల్లి మండలం చిత్తూరు జిల్లాలోని కెవిపల్లి మండలాలకు తాగునీరు సుండుపల్లె మండల రైతులకు సాగునీరు తాగునీరందించే లక్ష్యంగా నిర్మించిందే ఝరికోన ప్రాజెక్టు అని ప్రాజెక్టు 0.75 టిఎంసిల నీటి సామర్థ్యంతో ఈ ప్రాజెక్టును 2006 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత రాజశేఖరరెడ్డి ప్రారంభించారు 2010 నాటికి ప్రాజెక్టు పూర్తి అయ్యింది జరుగుతున్న ప్రాజెక్టు కట్టి పది సంవత్సరాలు పూర్తి అయినా ఇప్పటికీ ఈ ప్రాజెక్టు సాగునీటి కాల్వలు లేక ఆయకట్ట రైతులకు పూర్తిస్థాయిలో ఉపయోగపడటం లేదు సుండుపల్లి మండలం సంబేపల్లి మండలాలకు కలిపి పది వేల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ లక్ష్యంతో తొలుత ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభించారు అదేవిధంగా ఎత్తిపోతల పథకం ద్వారా రాయచోటి పట్టణానికి త్రాగునీరు ఇవ్వాలన్న లక్ష్యంతో ప్రభుత్వ విప్ రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో ప్రతిపాదనలు పంపడంతో వెంటనే మంజూరు కావడం జరిగింది. ఇదిలావుంటే రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి గత తొమ్మిది సంవత్సరాలుగా హామీలకే పరిమితం కావడం గమనార్హం.

కాలువల నిర్మాణం ఎప్పుడో ...?

అప్పటి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణం పనులు మొదలైన ఆయన మరణం తర్వాత ఈ ప్రాజెక్టును పట్టించుకున్నవారు లేరన్న విమర్శలు ఉన్నాయి. 2009 లో ముఖ్యమంత్రి అయినా రోశయ్య కాలువ నిర్మాణం పనుల సర్వే కోసం పదిహేడు కోట్ల విడుదల చేశారు అప్పట్లో సర్వే పనులు కూడా పూర్తిచేశారు. అయితే కాలువల వ్యయం పెరగడంతో ఇప్పటికీ కాలువల పనులు మొదలు కాలేదు. రోశయ్య అనంతరం కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకోగానే ఝరికోన ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం పూర్తిగా మారిపోయింది. కాలువలు ఊసే లేకుండా ఈ ప్రాజెక్టు నుంచి పీలేరు నియోజకవర్గానికి సాగునీళ్లు పేరుతో తీసుకెళ్లిపోయారు. దీంతో ఝరికోన ప్రాజెక్టు పైన రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే 2014 ఎన్నికలకు ముందు ఈ ప్రాజెక్టు నుంచి సుండుపల్లె మండలానికి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు అయితే కరవుతో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినా ఈ ప్రాజెక్టు గురించి ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు ఐదు సంవత్సరాలు గడిచిపోయి ఈ ప్రాజెక్టు నుంచి గ్రావిటీ ద్వారా కాల్వల నిర్మాణం జరిగితే సుండుపల్లి మండలంలోని రైతులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. మండలంలో చాలాగ్రామాలలోని చెరువులకు నీళ్లు ఇవ్వడంతో పాటు త్రాగునీటి పథకాలను ఏర్పాటు చేసుకోవచ్చు తమ ప్రాంతానికి కాల్వల ద్వారా నీటిని అందించాలని సుండుపల్లి మండల రైతులు ప్రజలు కోరుకుంటున్నారు.

10న వాలీబాల్ పోటీలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నెహ్రూ యువకేంద్ర సహకారంతో వీఆర్డీఎస్ సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 10 వ తారికున రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నియోజకవర్గ స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు వీఆర్డీఎస్ సంస్థ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి తెలిపారు.ఈ పోటీల్లో పాల్గనే వారు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు యువకులు మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకో వాలన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి గా 3000రూపాయలు, ద్వితీయ బహుమతిగా 2000రూపాయల నగదుతో పాటు సీల్డ్, ప్రసంశా పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఎంట్రీ ఫీజు రుసుము ఉచితమని 9 వ తేదీ లోపురిజిస్ట్రేషన్ చేసు కోవాలన్నారు. మరిన్ని వివరాలకు గౌస్ 8639358797,సురేంద్రా రెడ్డి 9490028324 సంప్రదించాలని తెలిపారు.

బీజేపీ మండల మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-గాలివీడు : భారతీయ జనతా పార్టీ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బాలరాజు సుభద్ర ఆధ్వర్యంలో గాలివీడు మండలం మహిళా మోర్చా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా మండల మహిళా మోర్చా అధ్యక్షు రాలుగా పట్టా రాధమ్మ, ప్రధాన కార్యదర్శులుగా తుమ్మగింజల శశికళ మరియు రమాదేవిలు, మండల మహిళా మోర్చా ఉపాధ్యక్షులుగా బండి రెడ్డమ్మ మరియు రామ సిద్దమ్మను నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కుడుముల రామచంద్రారెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు గొట్లమిట్ట శ్రీనివాసులు రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దేరంగుల సురేంద్ర, కిసాన్ మోక్ష అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిబ్బంది పనితీరు..ఛ్ఛ్..!

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న కొంత మంది సిబ్బంది వ్యవహారశైలి పట్ల పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఒకరిద్దరు కంప్యూటర్ల ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారితో పాటు ఎన్నికల విధులు చూసుకునే సిబ్బంది తాము ఉన్నతాధికారుల వలె భావిస్తూ కార్యాలయానికి పనులపై వచ్చే ప్రజల పట్ల చిన్నచూపు చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సందర్శకులతో వీరి వ్యవహార శైలి కటువుగా ఉంటోందని పలువురు అంటున్నారు. ఉన్నతాధికారులు కార్యాలయానికి వచ్చే సందర్శకులతో సఖ్యతతో మెలగాలని స్నేహభావంతో వ్యవహరిస్తూ నెమ్మదిగా సమాధానం చెప్పడమే కాకుండా వారి పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని పదేపదే చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో సిబ్బంది అందుకు భిన్నంగా వ్యవహరిస్తుండడం చర్చనీయాంశంగా మారింది. కార్యాలయంలోని ఉన్నతాధికారులే సమయపాలన పాటిస్తున్నప్పటికీ కొంత మంది కింది స్థాయి సిబ్బంది ముఖ్యంగా ఎన్నికల వ్యవహారాలు చూసుకునే సిబ్బంది రావటమే ఏ మధ్యాహ్నానికో రావడమే కాకుండా వచ్చినప్పటి నుంచి చిటపటలాడుతూ సందర్శకులను ఛీత్కార భావంతో చూడడం జరుగుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో ఇక్కడికి వచ్చే ఓటర్ల సమస్యల పట్ల ఏహ్య భావనతో చూస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. అలాగే ముఖ్యంగా సాధారణ ఓటర్లకు సంబందించి తమ ఓటరు కార్డులో మార్పులు, చేర్పులు, ఇతరత్రా అంశాలపై సదరు సిబ్బంది వద్దకు వెళితే వారి పట్ల అసహనం వ్యక్తం చేయడంతో పాటు పెడసరి మాటలు మాట్లాడడం జరుగుతోందన్న ఆరోపణలు ఉన్నా యి. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బం ది ప్రజాసేవకులన్న యదా ర్థాన్ని విస్మరించిన కొంత మంది ఇలా వ్యవహరించడం ఏ మేరకు సబబో ఉన్నతా ధికారులే సమాధానం చెప్పాల్సి ఉంది. ఇప్పటికైనా మండల రెవెన్యూ ఉన్నతాధికారులు తమ కార్యాలయంలో జరిగే ఇలాంటి తంతులపై దృష్టి సారించి ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకోవాలని ఈప్రాంత వాసులు కోరుతున్నారు. లేనిపక్షంలో మొత్తం కార్యాలయానికే మచ్చ మిగిలుతుందని చెప్పక తప్పదు. మరి ఆ దిశగా ఉన్నతా ధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.